

**Sri Pokuri Venkata Subbaiah**
**Committee Member, SVSO High School, Chekurapadu**

Sri Pokuri Venkata Subbaiah, a small farmer served the school as one of the Committee members with dedication and commitment till his death in September 2007. He was respected for his simplicity, teamwork, and social work.

He was very fortunate to have had the support from his family - Smt Ademma (wife), Mrs Laxmi (daughter, now settled in Kandukur) and Dr Venkata Rao (son, now settled in Chandigarh) for all the work that he did for the overall development and growth of the school. He was fondly remembered for his work by his fellow Committee members. He was also in the forefront for many events that were organised in the village including in the school. He was very dear and elderly to his community. He died of cardiac arrest in September 2007.

**Telugu Version**

సాధారణ రైతు కుటుంబములో జన్మించిన స్వర్గీయ శ్రీ పోకూరి వెంకట సుబ్బయ్య గారు సొంత గ్రామములోని ఉన్నత చదువుల కోసం పిల్లలు పడుతున్న కష్టాలు చూసి ఉన్నత పాఠశాల ఆవిర్భావానికి తోటి గ్రామస్తులను సంఘటితం చేసి విరాళాలు ఇవ్వడమేకాక అనేక రకాలుగా స్థాపనకు అవిరళ కృషి చేశారు. తదనంతరం పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులుగా నియమితులై కమిటీ సమావేశాలలో పాల్గొని పలు నిర్మాణాత్మకమైన సలహాలు,సూచనలు చేయడమే కాకుండా నిరంతర పర్యవేక్షణతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడములో అయన సతీమణి స్వర్గీయ శ్రీమతి ఆదెమ్మ గారు వెన్నంటి ప్రోత్సహించేవారు. పాఠశాలతో పాటు గ్రామంలో ప్రజాహితం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టి ఆదర్శప్రాయుడిగా పేరు గాంచి గ్రామస్తుల మన్ననలు పొందారు . సుదీర్ఘ కాలం సెప్టెంబరు 2007లో మరణించేవరకు పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులుగా స్ఫూర్తిదాయకమైన విశిష్ట సేవలందించారు పాఠశాలలో చదివిన వారు ఎందరో గర్వించదగిన స్థాయిలో పురోగతి సాధించారు వారి పిల్లలు ఇరువురు సొంత ఊరి పాఠశాలలో విద్యనభ్యసించారు. కుమార్తె శ్రీమతి లక్ష్మి గారు కందుకూరు లో స్థిరపడ్డారు, కుమారుడు డాక్టర్ వెంకటరావు గారు చండీఘర్ లోని పంజాబ్ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొంది విద్యారంగములో విశిష్ట సేవలందిస్తున్నారు.